# 417 కొత్త కేసులు నమోదు



2లో..

నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ బుధవారం 18-08-2021 సంపుటి : 17 సంచిక : 115 పేజీలు : 08 రూ॥ 5.00

# మాజీ ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలు



2లో..

# గుట్ట,గుడి స్వాహా..?-2

- తహసిల్దార్ ఏర్పాటు చేసిన బోర్డును మాయం చేసిందెవరు..?
- బోర్డులు తొలగించిన వారిపై కేసు నమోదు చేశారా..?
- భక్తుల పిర్యాధుతో పోలీసులు చూపిస్తున్న చొరవ, అధికారులెందుకు చూపరు
- కలెక్టర్ రాకకు ముందు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ తొలగించి, మళ్లీ ఏర్పాటు చేస్తే ఎలా ఉపేక్షిస్తున్నారు?
- దారిని కబ్జా పెట్టినా కళ్ళు మూసుకుంటారా..?
- ఎమ్మెల్యే రాజాసింగ్ ఇచ్చిన హామీ నెరవేరుతుందా?
- అసలు ఎమ్మెస్ రెడ్‌ఫోర్టు అక్బర్ ప్రాపర్టీస్‌కు ప్రభుత్వం కేటాయించిన స్థలమెంత?
- దాని వివరాలున్న బోర్డు మాయం వెనుక వున్నదెవరు?
- గుడి వెనకాల ఉన్న ప్రభుత్వ భూమి ఎంత?
- మింగే గద్దలకు సహకరిస్తున్న పెద్దలెవరు?





కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విష్లేషణ కర్త)
8297779999,9908658888

**హైదరాబాద్,నేటిధాత్రి:** అక్రమాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని అడ్డ దారిలో సంపాదనకు ప్రణాళికలు వేసుకుంటున్న వ్యక్తులకు ఆధ్యాత్మిక స్థలాలను సైతం అక్రమించేస్తున్నారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ దందాలో అనేక మంది అమాయకులతో పాటు ప్రభుత్వ ఆస్తులు బలి అవుతున్నారు. తాజాగా రాజధానిలో జరుగుతున్న అక్రమానికి సంబంధించి అధికార బలంతో చేస్తున్న ఆగడాలు రానున్న కాలాన్ని మరింత భయానకంగా ఊహించుకునేలా చేస్తున్నాయి. ఆ గుడి ఎన్నో ఏళ్లుగా వుంది. అక్కడ హనుమాన్ నిత్య పూజలందుకుంటున్నాడు. ఆ గుడి ఆనవాలు నిన్నో, ఇవ్వాలో వెలిసింది కాదు. ఎక్కడైనా ఓ గుడి వెలిసేందుకు ఓ చరిత్ర వుంటుంది. అందుకే ప్రతి గుడికి ఒక కథ వుంటుంది. హిందూ సంప్రదాయాం ప్రకారం దేవుడు గుడి ఎక్కడ పడితే అక్కడ , ఎవరు పడితే వాళ్లు నిర్మాణం చేసింది కాదు. ఫలాన దగ్గర నేనున్నాని దేవుడు ఏ భక్తుడికి కలలో కనిపించి చెబితే తప్ప ఎక్కడా గుడి వెలవదు. అంతే కాదు, నేను ఫలాన దగ్గర వున్నాను. నాకు గుడి కట్టండి అని చెబితే గాని నిర్మాణం కాదు. అది ఆ తిరుమలలో వెంకటేశ్వరుడైనా, బాద్రాద్రిలో రామయ్య అయినా, యాదాద్రిలో లక్ష్మీనర్సింహుడైనా...ఏ దేవుడు వెలిసినా

2లో..

# ఆర్థిక సుస్థిరతే దళితబంధు లక్ష్యం



- ఖర్చులపై ఎప్పటికప్పుడు అధికారుల నిఘా
- యావత్తు దేశానికే ఆదర్శంగా దళితబంధు
- ప్రభుత్వ ఉద్యోగాలు అందరికి ఆసాధ్యం
- విధ్యార్థుల ముఖాముఖిలో ఐటి శాఖ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలోని దళితులు ఆర్థిక సుస్థిరత సాధించడమే దళితబంధు ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా రుద్రారంలో ఉన్న గీతమ్ డీమ్డ్ వర్సిటీలో పబ్లిక్ పాలసీ విద్యార్థుల తో జరిగిన ముఖా ముఖిలో కేటీఆర్ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం ఇచ్చారు. దళితులకు ఇచ్చే రూ.10 లక్షలను ఎలా ఖర్చు చేస్తున్నారు.. ఎందుకు ఖర్చు చేస్తున్నారనేది అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలి స్తారన్నారు. ఆ రూ.10 లక్షల మొత్తంతో వ్యాపారాలు ప్రారంభిం చడానికి, వాటిని పెట్టుబడిగా పెట్టి మరింత సంపా దించేందుకు ఉపయోగ పడేలా అధికారులు పర్యవేక్షిస్తారని వెల్లడించారు. దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. దళిత బంధు పథకం ప్రారంభం తర్వాత మైనారిటీ బంధు, బీసీ బంధు లాంటి డిమాండ్లు వస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా ఏ గణాంకాలు చూసినా దళితులు అట్టడుగున ఉంటున్నారని.. వారు

2లో..

# చావుకోసం ఎదురు చూస్తున్నా

## ఆఫ్ఘాన్ తొలి మేయర్ జరీఫా గఫారీ



**డెస్క్ ,నేటిధాత్రి:** అఫ్గాన్‌లో తొలి మహిళ మేయర్ ఆమె.. పిన్న వయస్సులోనే బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో ఎన్నో బెదిరింపులు.. అవమానాలు.. హత్యాయత్నాలు. తన తండ్రినీ చంపేశారు. అయినా వెరవలేదు. విద్యావంతురాలైన ఆమె.. తన ప్రాంతం అభివృద్ధి దిశగా కలలు కన్నారు. ఈ దిశగా పాలనలో సంస్కరణలు తీసుకొచ్చారు. కానీ.. నేడు పరిస్థితులన్నీ

2లో..

# జన ఆశీర్వాద యాత్రతో జనాల్లోకి

## గురువారం నుండి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి యాత్ర

- 3రోజులు 384 కిలోమీటర్ల యాత్ర
- 12 జిల్లాలు 18 అసెంబ్లీ నియోజకవర్గాలు
- 7 పార్లమెంటు నియోజకవర్గాల గుండా సాగనున్న యాత్ర
- కిషన్ రెడ్డి యాత్ర మధ్యలో 40 చోట్ల సభలు

**హైదరాబాద్,నేటిధాత్రి:** కేంద్రంలో బీజేపీ పాలన 7 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి యాత్ర చేపట్టనున్నారు. ఈ యాత్రకు "జన ఆశీర్వాద యాత్ర"గా నామకరణం చేశారు. యాత్ర పొడవునా బీజేపీ ప్రభుత్వ విజయాలు, సంక్షేమ కార్యక్రమాలను కిషన్ రెడ్డి వివరిస్తూ ముందుకు సాగుతారు. ఈనెల 19న అంటే ఎల్లుండి నుంచి కిషన్ రెడ్డి జన ఆశీర్వాద యాత్ర ప్రారంభం అవుతుంది. 3 రోజులపాటు 384 కిలోమీటర్లు సాగనున్న ఈ యాత్ర 12 జిల్లాలు, 18 అసెంబ్లీ నియోజకవర్గాలు,7 పార్లమెంటు నియోజకవర్గాల గుండా వెళుతుంది.



కిషన్‌రెడ్డి యాత్ర మధ్యలో బీజేపీ శ్రేణులు 40 చోట్ల సభలు ఏర్పాటు చేశాయి

### యాత్ర ఇంచార్జ్‌గా ప్రేమేందర్ రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టనున్న జన ఆశీర్వాద యాత్రకు ఇంచార్జ్ గా

2లో..

# వేగంగా గాంధీ ఘటనపై విచారణ

- పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ల్యాబ్ టెక్నిషియన్, ముగ్గురి సెక్యూరిటీ సిబ్బందిని విచారణ
- అత్యాచారం నిజమని తేలితే కఠిన చర్యలు : సూపరిండెంట్
- ఘనటపై పీఎస్ వద్ద భాజపా మహిళా మోర్చ ఆందోళన



2లో..

**హైదరాబాద్,నేటిధాత్రి:** గాంధీ ఆస్పత్రిలో జరిగిన అత్యాచార ఘటనకు సంబంధించి చిలకలగూడ పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ ఉమామహేశ్వర్‌తో పాటు మరో ముగ్గురు సెక్యూరిటీ సిబ్బందిని విచారిస్తున్నారు. దీంతో పాటు బాధిత మహిళ కనిపించిన స్థలంలో క్లూస్ బృందం ఆధారాలు సేకరించింది. పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలి సోదరి కనిపించకపోవడంతో ఆమె కోసం పోలీసు బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మరోవైపు ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ ఛైరపర్సన్ సునీతా లక్ష్మారెడ్డి స్పందిస్తూ.. బాధితురాళ్లకు ప్రభుత్వం

# కేసిఆర్ నిరుద్యోగ హంతకుడు



## గుండెంగ నిరుద్యోగ దీక్షలో షర్మిళ

మహబూబాబాద్ జిల్లా , నేటిధాత్రి : గూడూరు మండలం గుండెంగలో మంగళవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన దీక్ష ముగిసింది. ఈ దీక్షలో మీడియాతో షర్మిల మాట్లాడారు. నిరుద్యోగుల హంతకుడు సీఎం కేసీఆర్ అన్నారు. చనిపోవడం కాదు...కేసీఆర్ అహంకారాన్ని చంపుదామని పిలిపిచ్చారు. పాలన చేయడం చేతకాకపోతే మత్తులో పడుకోవాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో 5,6 చదివిన వాళ్లు మంత్రులవుతారని ఎద్దేవా చేశారు. డిగ్రీలు, పీజీలు చదివిన వాళ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా షర్మిల రాత్రికి మహబూబాబాద్‌లో బస చేయనున్నారు. రేపు ములుగు జిల్లాలో షర్మిల పోడు యాత్రలో పాల్గొననున్నారు.

# ఒక్క కేసుకే దేశమంతా లాక్‌డౌన్

- కరోన కట్టడికి న్యూజిలాండ్ నిర్ణయం
- డెల్టా వేరియంట్‌గా అనుమానం
- అక్లాండ్‌తో కేసును గుర్తించిన ఆరోగ్యశాఖ
- ప్రమాదాన్ని నివారించేందుకేనన్న ప్రధాని జెసిండా



**డెస్క్ ,నేటిధాత్రి:** ప్రపంచాన్ని కరోన వేరియంట్లు వేదిస్తున్న తీరు ప్రత్యేకంగా చెప్పాల్సిన. చర్చించుకోవాల్సిన అవసరం లేదు. మారుతున్న పరిస్థితుల్లో వైరస్ బలపడుతున్న తీరు పట్ల శాస్త్రవేత్తలు , ఇటు ప్రజలు తీవ్ర ఆందోణ వ్యక్తం చేస్తున్నారు.వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు డబ్లుహెచ్‌వో ఎప్పటికప్పుడు విధివిధానాలను ఖరారు చేస్తూ ప్రజల ముందుకు తీసుకు వస్తున్నా కొన్ని దేశాల్లో తీవ్ర నిర్లక్ష్యంతో పరిణామాలు మరింత కఠినమయ్యేలా వ్యవహరించడం యావత్తు ప్రపంచం ఆందోళన చెందేలా చేస్తున్నాది. వైరస్ ప్రభావాన్ని స్వయంగా ఎదుర్కొన్న న్యూజిలాండ్ కొవిడ్ కట్టడి విషయంలో మొదటి నుంచి అప్రమత్తంగా ఉంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ దేశంలోని ఆక్లాండ్‌లో ఒక కరోనా కేసు వెలుగుచూసింది. దీంతో వైరస్ వ్యాప్తి నియంత్రణకుగానూ దేశవ్యాప్తంగా మూడు రోజులపాటు లాక్‌డౌన్ విధిస్తున్నట్లు ప్రధాని జెసిండా ఆర్డెర్న్ మంగళవారం ప్రకటించారు. 'ఈ కేసును డెల్టా వేరియంట్‌గా అనుమానిస్తున్నాం. ఇది చాలా ప్రమాదకరమైనది. మేం దానికి తగినట్లు స్పందిస్తున్నాం. ఎంత వీలైతే అంత త్వరగా బయటపడేందుకు ప్రయత్నిస్తున్నామ'ని జెసిండా తెలిపారు. ఆస్ట్రేలియాలో డెల్టా వేరియంట్ విజృంభణను ఉటంకిస్తూ.. అలాంటి పరిస్థితులు మాకు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

### ఏడాది తర్వాతా లాక్‌డౌన్..

దాదాపు ఏడాది తర్వాత ఇక్కడ దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించడం గమనార్హం. సదరు వ్యక్తి కొవిడ్ టీకా తీసుకోలేదని, ఆగస్టు 12 నుంచి వైరస్‌తో బాధపడుతున్నట్లు గుర్తించామని ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ ఆష్లే బ్లూమ్‌ఫీల్డ్ తెలిపారు. అతను తన భార్యతో కలిసి వారాంతంలో స్థానికంగా

2లో..

# ఆఫ్ఘాన్ పరిస్థితులపై మోదీ సమీక్ష



- తాజా పరిస్థితులపై ఉన్నతస్థాయి సమీక్ష
- పూర్తైన ఆఫ్ఘాన్ ఎంబసీ సిబ్బంది తరలింపు

దిల్లీ , నేటిధాత్రి : అఫ్గానిస్థాన్‌లో చోటుచేసుకుంటున్న తాజా పరిస్థితులను సమీక్షించేందుకు మంత్రులు, అధికారులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ ఈ సమావేశానికి

2లో..

నేటిధాత్రి
Page : 2
18-08-2021 బుధవారం

# గుట్ట, గుడి స్వాహా..?-2

మొదటిపేజి తరువాయి

దానికో చరిత్ర వుంటుంది. ఆ గుడి చిన్నదా, పెద్దదా అన్నది కాదు సమస్య. అక్కడ దేవుడు, భక్తుల మనోభావాలు. ఇదే హైందవ సంప్రదాయానికి ప్రతీకలు. వాటిని బొట్టుపెట్టుకునేవారే, తెల్లారి లేస్తే దేవుడని మొక్కెవారే, పుణ్యం కోసం తీర్ధయాత్రలు చేసేవారే, తాము ఎంతో గొప్ప మానత్వం వున్నట్లు కలరింగిచేవారే ఇలా గుళ్లను తరలించడం ఏమిటి? కొండ మీదున్న దేవుణ్ణి కొండకిందకు తెవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా గుడి నిర్మాణం చేయమనో, లేక నేను ఫలాన చోట వున్నాననో చెప్పిన సంఘటనలు విన్నాం...కాని నేను కొండ మీద వుండలేను, కిందికి తీసుకెళ్లు అని దేవుడు చెప్పినట్లు విన్నామా? మరి షేక్ పేటలో జరుగుతున్నదేమిటి? భక్తుల మనోభావాలు పట్టవా? దేవుణ్ణి గట్టుమీదనుంచి ఖాళీ చేయించి, జనాలకు ఆవాసాలు ఏర్పాటు చేసి, కోట్లు కోల్లగొట్టుకోమ ని దేవుడు చెప్పాడా? పైగా పుణ్యం కొద్ది దేవుణి కొవెల కు ప్రభుత్వ స్థలం ఏదో దానం చేస్తున్నట్లు చెప్పమని కూడా దేవుడే చెప్పాడా? ఎలా జరుగుతోంది. దీని వెనక వున్న అదృష్య శక్తులు ఎవరు? దేవుణ్ణి సైతం కిందకు దించండి, నేను చూసుకుంటున్నాని ఎవరు భరోసా ఇచ్చారో చెప్పాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే ప్రైవేటు వ్యక్తులు ఎంత పెద్ద వాళ్లయినా ఇలాంటి వాటిని చేయడానికి సాహసించరు. వారి వెనకు వున్న పెద్ద వాళ్లెవరో తెలిస్తే గాని అసలు రంగు బైట పడదని అంటు న్నారు. ఇవ్వాళ కాకపోయినా , రేపైనా దేవుడు క్షమిం చడని భక్తులు అంటున్నారు.

### తహసిల్దార్ ఏర్పాటు చేసిన బోర్డు ఏమైంది?

ఒక మండల ఉన్నతాధికారి తహసిల్దార్ ఏర్పాటు చేసిన బోర్డును కూడా తొలగించారంటే ఎంత ధైర్యం వుండాలి. లేకుంటే వారి వెనకు ఎంత పెద్ద వ్యక్తులుండాలి. సామాన్యులు ఆ పని చేయగలరా? పెద్దల అండ లేకుండా తహసిల్దార్ ఏర్పాటు చేసిన బోర్డును మట్టుకోగలరా? వారి వెంట వున్నదెవరు? అంటూ ప్రశ్నిస్తున్న భక్తులు, ఇంతటి దుర్మార్గానికి ఒడిగడుతున్నవారిని ప్రభుత్వం వదిలిపెట్టొద్దని కోరుకుంటున్నారు. ఎక్కడైనా ప్రజల మనోభావాలు ప్రభుత్వాలు గుర్తిస్తాయి. అధికారులు ఆచరిస్తారు. పాటిస్తారు. అంతే కాని ప్రజా ప్రతినిధులే వ్యాపారులకు అండగా నిలిచి దేవుణ్ణి తరలించేందుకు సహకరిస్తుంటే? ప్రశ్నించేవారు లేరా, ప్రజలకు అండగా నిలిచేవారు లేరా? అని అడుగుతున్నారు. దేవుణ్ణి కదిలిస్తే ఊరుకోమని హనుమాన్ భక్తులు హెచ్చరిస్తున్నారు. అక్కడి స్థానిక భక్తులు కొంత మంది సంబంధిత తహసిల్దార్‌కు పిర్యాధు చేయడంతో, స్వయంగావచ్చి ఆయనే దగ్గరుండి పాతించిన బోర్టును తొలగించడం నేరం కాదా? ఆ బోర్టును తొలగించిన వారిని గుర్తించారా? వారిని ఇంత వరకు ఎందుకు అరెస్టు చేయలేదు? అదే సామాన్యుల విషయంలో అధికారులు వ్యవహరించేవారా? మండల మెజిస్ట్రేట్ ఏర్పాటు చేసిన బోర్టును తొలగించడం నేరమని తెలిసిన, వారిని వెనకుండి నడిపిస్తున్నది ఎవరు? అన్నది తేలితే తప్ప గుడికి మోక్షం కనిపించడం లేదు.

### కలెక్టర్ తనికీ తర్వాత ఏమైంది?

నివేదిక ఏమొచ్చింది. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ విషయం సంబంధిత కంపనీ మనుషులకు ఎవరు చెప్పారు? వారు వెంటనే వచ్చి, చుట్టూ వేసిన రేకులు ఎప్పుడు తొలగించారు? మళ్లీ కలెక్టర్ వెళ్లగానే ఎలా ఏర్పాటు చేశారు. అంటే అధికారులకు భయపడుతున్నట్లు నటిస్తూనే చేసేది చేస్తున్నారా? ఇంత నీతిమాలిన పని చేయాల్సిన అవసరం ఏముంది? వ్యాపారం పేరుతో దేవుణి కళ్లు గప్పుడే కాదు, అధికారులను మోసం చేస్తున్నారు. అయినా దర్జాగా చేయాల్సిందంతా చేస్తున్నారు.

### అసలు అక్కడున్న భూమి ఎంత..?

ఎమ్మెస్ రెడ్‌ఫోర్డు అక్బర్ ప్రాపర్టీస్‌కు ఇంతకీ ప్రభుత్వ కేటాయించిన స్థలమెంత? దాని హద్దులెక్కడ? ఆ మధ్య ఆ స్థలానికి సంబంధించిన వివరాలతో కూడిన రాతులు రాసిన వున్న రేకుపై, అకస్మాత్తుగా వాటిని ఎందుకు తుడిచేశారు? ఎవరు చెరిపేయమన్నారు? దానిపై తెల్లటి పెయింట్ ఎవరు వేయించారు? అంటే గుడికి వెనకాల వున్న ప్రభుత్వ స్థలం మీద కన్నుపడే ఆ రాతలు తొలగించారా? అన్న అనుమానం వ్యక్తమౌతోంది. లేకుంటే ఉన్న ఫలంగా ఆ రాతలు ఎందుకు తొలగించినట్లు? అన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. స్థానికంగా వుండే ప్రజలు కూడా వాటికి సంబంధించిన ఫోటోలు కూడ తీసి పెట్టుకున్నారు. ఇంత దుర్మార్గంగా ప్రభుత్వ స్థలాలను అధికారుల అండతో మింగేయడానికి ప్రయత్నిస్తున్నారంటే ఇది భరితెగింపు కాదా?

### రాజాసింగ్ చెప్పిన మాట గుర్తుందా..?

ఎట్టిపరిస్థితుల్లోనూ గుడిని కదిలించే ప్రసక్తి లేదని, దేవుణ్ణి కొండ కిందకు తేస్తే చూస్తూ ఊరుకోమని భక్తులకు మాట ఇచ్చిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వాగ్ధానం గుర్తుచేస్తున్నారు. ఆ మధ్య ఒకరోజు వచ్చి, గుడికి మెట్ల మార్గం ఏర్పాటు చేయిస్తానని చెప్పిన ఎమ్మెల్యే మళ్లీ ఇంత వరకు అక్కడికి రాకపోవడంతో ఏం జరుగుతోందన్నది ప్రజలు అర్థం కావడంలేదు.

# వేగంగా గాంధీ ఘటనపై విచారణ

మొదటిపేజి తరువాయి

అండగా ఉంటుదన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో చర్చించిన ఆమె అనంతరం మీడియాతో మాట్లాడారు.
బాధితురాలు చెబితే తప్ప అసలేం జరిగిందో వివరించలేం. బాధితురాలితో ఇవాళే మాట్లాడతా. పూర్తి విచారణ జరిగిన తర్వాతే వాస్తవాలు వెల్లడవుతాయి. మరో బాధితురాలు ఎక్కడ ఉందో గుర్తించలేదు. దోషులపై కఠిన చర్యలు ఉంటాయి. చికిత్స కోసం వచ్చిన రోగి సమాచారం ఇవ్వకుండానే వెళ్లిపోయారని సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. గాంధీ ఆస్పత్రిలో తనతో పాటు తన సోదరిపై అత్యాచారం జరిగిందని బాధితురాలు నిన్న పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

### అత్యాచారం జరిగిందని తేలితే కఠిన చర్యలు: సూపరింటెండెంట్

గాంధీ ఆస్పత్రిలో జరిగిన అత్యాచార ఘటనకు సంబంధించి విచారణకు ఆదేశించినట్లు గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు వెల్లడించారు. అత్యాచార ఆరోపణలపై కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యాచారం జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గాంధీ ఆస్పత్రిలో 189 సీసీ కెమెరాలు ఉన్నాయన్నారు. ఆరోపణలు రుజువుకాకుండా అసత్య ప్రకారం చేయొద్దని కోరారు.

### పీఎస్ వద్ద ఉద్రిక్తత..

ఘటనకు సంబంధించిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్న సమాచారంతో భాజపా మహిళా మోర్చా నేతలు చిలకలగూడ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పీఎస్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా భాజపా మహిళా మోర్చా నేత గీత మూర్తి మాట్లాడారు. ఆస్పత్రిలో అత్యాచారానికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సెక్యూరిటీ లోపం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయని మండిపడ్డారు.

# ఒక్క కేసుకే దేశమంతా లాక్‌డౌన్

మొదటిపేజి తరువాయి

పర్యటించాడని.. రగ్బీ ఆటను చూసేందుకు వెళ్లాడని చెప్పారు. దీంతో ఏడు రోజులపాటు లాక్‌డౌన్ విధించినట్లు చెప్పారు. మరోవైపు స్థానికంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ నెమ్మదిగా ఉండటంతోనే ఇలాంటి పరిస్థితి వచ్చిందనే విమర్శలు వస్తున్నాయి.

# ఆఫ్ఘాన్ పరిస్థితులపై మోదీ సమీక్ష

మొదటిపేజి తరువాయి

హాజరయ్యారు. అఫ్గాన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకురావడంతో పాటు తాలిబన్ నాయకత్వంపై వ్యవహరించాల్సిన వ్యూహంపై ప్రధాని మోదీ సమీక్ష నిర్వహిస్తున్నట్లు సమాచారం.

### ఎంబసీ సిబ్బంది తరలింపు పూర్తి..

అఫ్గానిస్థాన్‌ని తాలిబన్లు హస్తగతం చేసుకోవడంతో అక్కడ భయానక పరిస్థితులు నెలకొన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న భారత రాయబార సిబ్బందితోపాటు పౌరులను తరలించేందుకు భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇదే సమయంలో కాబుల్ నుంచి సాధారణ విమాన సేవలు నిలిచిపోవడంతో భారత వాయుసేన విమానం రంగంలోకి దిగింది. అమెరికా బలగాలతో పాటు అఫ్గాన్ అధికారుల సహకారంతో కాబుల్‌లోని భారత ఎంబసీ సిబ్బందిని స్వదేశానికి తీసుకువచ్చినట్లు భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ పేర్కొన్నారు. సంక్షోభ సమయంలో ఎంబసీ సిబ్బందిని తీసుకువచ్చే సంక్లిష్టమైన ఆపరేషన్‌కు సహకారం అందించిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అఫ్గాన్ నుంచి స్వదేశానికి రావాలనుకున్న భారతీయులను కూడా తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నామని విదేశాంగమంత్రి జయశంకర్ వెల్లడించారు

# 417 కోత్త కేసులు నమోదు

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్ , నేటిధాత్రి :** తెలంగాణ రాష్ట్రంలో ఇవాళ కొత్తగా 417 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వైరస్ బారినపడిన వారిలో 569 మంది చికిత్సకు కోలుకున్నారు. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో మొత్తం కొవిడ్ కేసులు సంఖ్య 6,53,202కు పెరిగాయి. ఇవాళ్టివరకు మొత్తం 6,42,413 మంది కోలుకున్నారు. ఇంకా 6,939 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు 3847 మంది మృతి చెందారు. ఇవాళ 87,230 మందికి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# జన ఆశీర్వాద యాత్రతో జనాల్లోకి

మొదటిపేజి తరువాయి

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేం దర్ రెడ్డిని నియమించారు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. యాత్ర ఆద్యం తం.. సభలు, సమావేశాలు తదితర వివరాలన్నీ ఆయన స్వయంగా పర్యవేక్షిస్తారు. జన ఆశీర్వాద యాత్రలో బాగంగా ముందుగా 18న అంటే రేపు బుధవారం కిషన్ రెడ్డి తిరుమల చేరుకుం టారు. 19న ఉదయమే తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుం టారు. అనంతరం విజయవాడలో అమ్మవారి దర్శనం చేసుకుని కోదాడకు బయలుదేరుతారు. 19 సాయంత్రం 4 గంటలకు కోదాడ తిరుమలపూర్ గ్రామం చేరుకుంటారు. ఇక్కడి నుంచే కిషన్ రెడ్డియాత్ర ప్రారంభమై మూడు రోజులపాటు సాగుతుంది. 384 కిలోమీటర్ల పాటు సాగనున్న యాత్ర మొత్తం 18 అసెంబ్లీ నియోజకవర్గాలు, 12 జిల్లాలు, 7 పార్లమెంట్ నియోజకవర్గాల మీదుగా యాత్ర జరుగుతుంది. యాత్ర మధ్యలో అక్కడక్కడ మొత్తం 40 చోట్ల సభలకు ఏర్పాట్లు చేశారు. యాత్రలో భాగంగా సేంద్రియ వ్యవసాయంలో జాతీయ అవార్డు గ్రహీతను కోదాడలో సన్మానిస్తారు. అలాగే వరంగల్ లో భద్రకాళి టెంపుల్, రామప్ప దేవాలయం సందర్శిస్తారు కిషన్ రెడ్డి. అదేవిధంగా హన్మకొండ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. అలాగే ఆలేరులో చేనేత కార్మికుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింద మల్లేశంని కలుస్తారు. చివరగా ఈనెల 21న సాయంత్రం 7 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకుంటారు.

# ఆర్థిక సుస్థిరతే దళితబంధు లక్ష్యం

మొదటిపేజి తరువాయి

సాధికారత సాధించేలా ముందుగా వారికి ఈ పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు.

### అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదు: కేటీఆర్

రాష్ట్రంలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రైతు బంధు పథకం కింద 62 లక్షల మంది రైతులకు రూ.15 వేల కోట్లు ఇస్తున్నాం. రైతు బంధు వచ్చాక రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు తగ్గాయి. ఇప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలు రైతు బంధును అమలు చేస్తున్నాయి. తెలంగాణలో మాత్రమే ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఉంది. విభజన వల్ల రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.20 లక్షల కోట్లు ఏమయ్యాయో తెలియదు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదు. ఇప్పటివరకూ 1.39 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. నాన్న నన్ను ఐఏఎస్ చేయాలనుకున్నారు. నాన్నకు తెలియకుండానే రాజకీయాల్లోకి వచ్చానని కేటీఆర్ తెలిపారు.

# చావు కోసం ఎదురు చూస్తున్నా

మొదటిపేజి తరువాయి

తలకిందులయ్యాయి! కారణం తాలిబన్లు. రెండు దశాబ్దాల క్రితం ఆంక్షల సంకెళ్లలో బందీగా కొట్టుమిట్టాడిన తన దేశం.. తాజాగా మరోసారి వారి చేతికి వెళ్లిపోవడంతో ఆమె నిస్సహాయంగా మిగిలారు. మళ్లీ తన బాల్యం నాటి.. ఆటవిక తరహా పాలన ఎక్కడ వస్తుందోనని కలవరానికి గురవుతున్నారు. ఆమే.. 27 ఏడేళ్ల జరీఫా గఫారీ. అఫ్గాన్‌లో మహిళల హక్కుల సాధికారతకు చేసిన కృషికిగానూ ఆమెకు మంచి గుర్తింపు ఉంది. స్థానిక మహిళలకు ఆమె ఒక రోల్‌మోడల్. 2019లో బీబీసీ రూపొందించిన 'ప్రపంచవ్యాప్తంగా వంద మంది స్ఫూర్తిదాయక, ప్రభావవంత మహిళలు' జాబితాలో చోటు దక్కించుకోవడం విశేషం. 2020లో అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆమెను ఇంటర్నేషనల్ వుమెన్ ఆఫ్ కరేజ్ ( ధైర్యానికి ప్రతీకగా నిలిచిన మహిళ)గా ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆమె తన మాతృభూమిలో సంక్షోభ పరిస్థితులను గమనిస్తూ.. తల్లడిల్లుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలు

మొదటిపేజి తరువాయి



ఇల్లందు గ్రామీణం: భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రయాణిస్తున్న కారు బోల్తాపడింది. కొత్తగూడెం నుంచి ఇల్లందు వెళ్తుండగా టేకులపల్లి మండలం పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నర్సయ్య స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. వెంటనే నర్సయ్యను చికిత్స నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# పాలకుర్తి ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులుగా గూడూరు లెనిన్

**పాలకుర్తి :(జనగామ) నేటిధాత్రి:** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యూ జె)అనుబంధ సంస్థ అయిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ పాలకుర్తి మండల అధ్యక్షులుగా గూడూరు లెనిన్





(నేటిధాత్రి దిన పత్రిక) ను మంగళవారం నియమించినట్లు జనగామ జిల్లా టీ.జె.ఏ అధ్యక్షులు నీల నరేశ్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దూరి సోమశేఖర్ తెలిపారు. అనంతరం నీల నరేశ్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు అందరికీ హెల్త్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు గూడూరు లెనిన్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ పోరాడుతుందని అన్నారు. తనకు అధ్యక్ష పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాలకుర్తి మండల నూతన కమీటీని ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శిగా మరోజు భాస్కర్(కిరణాలు దినపత్రిక ),కోశాధికారిగా కోలా రాము(ప్రజాగొంతుక న్యూస్),ఉపాధ్యక్షులుగా వీరమల్ల శ్రీకాంత్(ప్రజాగొంతుక స్టేట్ క్రైమ్ రిపోర్టర్),మండల కార్యదర్శిగా కొత్తకొండ శ్రీనివాస్(నిఘా న్యూస్), కార్యవర్గ సభ్యులుగా కొండపల్లి కుమారస్వామి(ఆంధ్రప్రభ),మాసంపల్లి నాగయ్య(నవ తెలంగాణ)లను నియమించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కోశాధికారి ఎండి ఎజాజ్ ఉద్దీన్,జిల్లా కార్యదర్శి నరేష్ భాగిర్తి, జర్నలిస్ట్ లు హనుమకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డెల్టాతో భయంభయంగా



**డెస్క్,నేటిధాత్రి:** కరోనా వైరస్ మహమ్మారి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా కొత్తగా వెలుగు చూసిన డెల్టా వేరియంట్ ప్రభావంతో పలు దేశాలు ఆందోళన చెందుతున్నాయి. మరికొన్ని రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా అతిఎక్కువ ప్రాబల్యం కలిగిన వేరియంట్‌గా డెల్టా రకం మారనుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ నేపథ్యంలో వైరస్ ముప్పు పొంచివున్న వారికి అత్యవసరంగా వ్యాక్సిన్ అందించే చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా 130కి పైగా దేశాలకు డెల్టా వేరియంట్ విస్తరించిందని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది.కొత్తగా వెలుగు చూస్తోన్న వేరియంట్లతో కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో పలు దేశాల్లో ఆస్పత్రులు కొవిడ్ బాధితుల చేరికలతో కిటకిటలాడుతున్నాయి. చాలా ప్రాంతాల్లో ఆక్సిజన్ కొరత కూడా ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో చాలా దేశాల్లో కొవిడ్ టెస్టుల సంఖ్య తక్కువగా ఉంటోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అభిప్రాయపడింది. ముఖ్యంగా పేద, మధ్య ఆదాయ దేశాలు కొవిడ్ ప్రబలుతున్న తీరుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. 2020 సంవత్సరం మొత్తం నమోదైన కేసుల సంఖ్యతో పోలిస్తే ఈ ఏడాది తొలి ఐదు నెలల్లోనే కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తుచేసింది. వ్యాక్సిన్‌లు అందుబాటులోకి వచ్చినప్పటికీ వైరస్ ముప్పు ఇంకా తీవ్రంగానే ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కొత్త వేరియంట్లను వెంటనే గుర్తించేందుకు గానూ నిర్ధారణ పరీక్షలను భారీగా చేపట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. వీటితో పాటు తీవ్ర ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న వారిని రక్షించేందుకు అవసరమైన ఆక్సిజన్‌ను అందుబాటులో ఉంచుకోవాలని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేసింది.ఇదిలాఉంటే, ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ ముమ్మరంగానే కొనసాగుతోంది. ఇప్పటివరకు 183 దేశాల్లో వ్యాక్సిన్ అందుబాటులోకి రాగా 475 కోట్ల డోసులను పంపిణీ చేసినట్లు అంచనా. ఇక వ్యాక్సిన్ పంపిణీలో 180 కోట్ల డోసుల పంపిణీతో చైనా ముందువరుసలో ఉండగా.. భారత్‌లో 54కోట్ల డోసులను పంపిణీ చేశారు. ఈయూలో 50కోట్లు, అమెరికాల్లో 35 కోట్ల డోసులను అందించినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# పీర్ల మొక్కుబడులు చెల్లించుకున్న మహ్మద్ సాదిక్

**డెస్క్,నేటిధాత్రి:** మెహర్రం పీర్ల పండుగ పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా బుత్పురు మునిసిపాలిటీ కేంద్రములోని పీర్ల మసీదులు పీర్ల చావిడి లకు వెళ్లి పీర్లకు భక్తి శ్రద్ధలతో మొక్కుబడులు చెల్లించుకున్నాట్లు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో తన భక్తి ను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా బుత్పురు మండల కేంద్రం మునిసిపాలిటీ కేంద్రములో మూడు పీర్ల మసీదులు పీర్ల చావిడుల కు వెళ్లి



పీర్లను భక్తి శ్రద్ధలతో మొక్కుబడులు చెల్లించు కున్నట్లు సాదిక్ తెలిపారు. దరిమిల పీర్ల మొక్కుబడిలో భాగంగా హాజరత్ ఇమామే ఖాసీం. హాజరత్ మౌలాలి. హాజరత్ హుస్సేని బాషా. హాజరత్ బౌడి ఇమమే ఖాసీం. హాజరత్ నాల్ సాబ్. హాజరత్ అలియా బాస్. పీర్లను దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నట్లు సాదిక్ పేర్కొన్నారు. వెరసి మొక్కుబడిలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను పట్టి పీడిస్తున్న కరోన వైరస్ మహమ్మారి నుండి విముక్తి కలగించాలని ఈ సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. మత సామరస్యాన్ని కి కుల మతాలకు అతీతంగా జరుపుకొనే పీర్ల పండుగ అందరు సోదర భావంగా కలసి మెలసి జీవించలాని సాదిక్ ఆకాంశిం చారు. పండుగలు మన దేశ సంప్రదాయాలకు గర్వ కారణమని కొనియాడారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా

**తిరుమల,నేటిధాత్రి:** లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.ఆలయం వద్దకు చేరుకున్న స్పీకర్ కు టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి, ఈఓ డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి, అదనపు ఈఓ ఎవి.ధర్మారెడ్డి, సివిఎస్వో గోపినాథ్ జెట్టి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్పీకర్ శ్రీ ఓం బిర్లా ముందుగా ధ్వజస్తం భానికి నమస్కరించి ఆ తరువాత మూల మూర్తి దర్శనం చేసుకున్నారు. దర్శనా నంతరం రంగనాయక మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్, ఈఓ కలిసి శ్రీవారి తీర్థప్రసాదాలు, డైరీ, క్యాలెండర్, కాఫీ



టేబుల్ బుక్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు శ్రీ విజయసాయిరెడ్డి, మిధున్ రెడ్డి, గురుమూర్తి, భరత్, కలెక్టర్ హరినారాయణన్, అదనపు ఎస్పీ మునిరామయ్య, ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ రమేష్ బాబు, రిసెప్షన్ డెప్యూటీ ఈఓ శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ భూములపై శాటిలైట్ సర్వే

**కేయూ క్యాంపస్ నేటిధాత్రి:** కాకతీయ విశ్వవిద్యాలయ భూముల పై జిల్లా "సర్వే మరియు ల్యాండ్ అధికారులు" సాటిలైట్ సర్వే చేస్తున్నారు అని రిజిస్ట్రార్ ఆచార్య బి వెంకట్రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగష్టు 17 ఉదయం సాటిలైట్ సర్వే ప్రక్రియను పరిశీలించారు, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషన్ సర్వే" ను విశ్వవిద్యాలయ వినతి మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే మరియు ల్యాండ్ అధికారులు ఎల్ ప్రభాకర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి పవన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ గణేష్ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కార్యాలయ అధికారి ఆచార్య వి రాంచంద్రం నేతృత్వం లో సర్వే నిర్వహించారు, నేడు దూర విద్యా కేంద్రం నుంచి గుండ్లసింగారం కెనాల్ వరకు పాయింట్స్ తీసుకోని పరిశీలించారు . యూనివర్సిటీ ఇంజనీర్ జి భవాని ప్రసాద్, సహాయ రిజిస్ట్రార్ లు డాక్టర్ కోలా శంకర్, పెండ్లి అశోక్ బాబు, సూపర్వైజర్ లు ముకేశ్, రమేష్, లక్ష్మయ్య, రవి శంకర్, జితేందర్, యాకుబ్ పాషా, రఘు, రవి మరియు సందీప్ పాల్గొన్నారు. రేపు కూడా సర్వే కొనసాగుతుంది.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
బుధవారం 18-08-2021

# రైతులకు అన్నిరకాల సేవలను అందించాలి



**హైదరాబాద్,నేటిధాత్రి:** మంగళవారం నాడు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును తెలంగాణ సహకార గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం నూతన కమిటీ ఏర్పాటు కాబడిన సందర్భంగా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన ఉమ్మడి వరంగల్ జిల్లా –కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావును, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మేడ్చల్ జిల్లాకు చెందిన ఆర్. శ్రీనివాసమూర్తిని, ఇతర కార్యవర్గ సభ్యులను మంత్రి అభినందించారు. సహకార శాఖ అధికారులు సహకార సంఘాలు మరింత బలోపేతమైయేందుకు కృషి చేయాలనీ ఆయన కోరారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నందున సహకార సంఘాలు బ్యాంకుల ద్వారా రైతులకు అన్నిరకాల సేవలను అందించేందు కృషి చేయాలనీ మంత్రి అధికారులను కోరారు. మంత్రిని కలిసిన వారిలో నాగేశ్వర్ రావు, సత్యనారాయణ రెడ్డి, గంధం శ్రీనివాసరావు, ఈగ వెంకటేశ్వర్లు, ఆనంద రావు, నాగ నారాయణ, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస రాజు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# అనాథలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు

- అనాథల సమగ్ర సమాచారాన్ని సేకరించాలి, ప్రభుత్వం అందించే ఫలాలు వారికి చేరవేయాలి
- తల్లీ,బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం అంగన్వాడీలు బాగా పనిచేయాలి
- బాల్యవివాహాలు అరికట్టడంలో బాగా పనిచేస్తున్నారు..
- అనాథల కోసం తీసుకొచ్చే విధానాన్ని అద్భుతంగా అమలుచేయడంలో కీలక పాత్ర పోషించాలి, అందరూ గర్వించేలా పనిచేయాలి
- అనాథలపై సమీక్షలో మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్




**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో తల్లిదండ్రులు, సంరక్షకులు లేని పిల్లలకు(అనాథలకు) ప్రభుత్వమే అన్ని తానై బాధ్యత చేపట్టేందుకు వీలుగా



దేశంలోనే అత్యుత్తమైన విధానం తీసుకురానున్నట్లు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ నిశ్చయంతో ఉన్నట్లు వెల్లడించారు. దీనికోసం అంగన్వాడీలు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు రాష్ట్రంలోని అనాథల సమగ్ర సమాచారం సేకరించి, ఏ ఒక్కరూ మిగిలిపోకుండా, అందరికీ ప్రభుత్వం అందించే ఫలాలు చేరేలా పనిచేయాలని అన్నారు. మంగళవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ లో అనాథలు, కోవిడ్ వల్ల అనాథలుగా మారిన పిల్లలకు సంబంధించి మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులందరితో మంత్రి రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో అందరి సంక్షేమం, బాగు గురించి సీఎం కేసీఆర్ ఆలోచిస్తారన్నారు. కరోనా అనేక కుటుంబాలను విచ్ఛిన్నం చేసింది. అనాథలు అయిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మనకు పిల్లలు ఉంటే వారి భవిష్యత్ కోసం ఎలా ఆలోచిస్తామో, రాష్ట్ర ప్రభుత్వం కూడా అనాథల గురించి ఆలాగే ఆలోచించి వారి బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించిందన్నారు. తల్లి, బిడ్డల సంరక్షణకు అంగన్వాడీల సేవలు ఇంకా పెరగాలని మంత్రి అన్నారు. అనాథలకు సంబంధించి సంపూర్ణ సమాచారం సేకరించాలన్నారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చే అనాథల నూతన విధానంలో మన పని వల్ల తెలంగాణను చూసి భారతదేశం అనుసరించే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమశాఖ కమిషనర్, ప్రత్యేక కార్యదర్శి దివ్య దేవరాజన్, యూనిసెఫ్ ప్రతినిధి మురళి, ఎస్సీపీసీఆర్ చైర్మన్ శ్రీనివాసరావు, సభ్యులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దళిత గిరిజన దండోరకి తరలి రావాలి

: డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల అధ్యక్షులు



**హనుమకొండ జిల్లా,నేటిధాత్రి:** కాకాజీ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి డిపార్ట్మెంట్ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ బుధవారం 18 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరగబోవు రావిర్యాల దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా సభకు దళితులు గిరిజనులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సామాన్య ప్రజలు తరలి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దండోరా సభ మొదలుకాగానే సీఎం కేసీఆర్ కు దళితుల మీద ప్రేమ ఎక్కువ అయినట్టు కనిపిస్తుంది, కానీ ఆయన మాటలు నమ్మి ఇప్పటికే మోసపోయినము . మళ్లీ నమ్మే స్థితిలో లేము . రెండు లేదా మూడు శాతం కుటుంబాలకు మేలు చేసి వాటిని రాష్ట్రమంతా అడ్వర్టైజ్మెంట్ చేస్తారు. ఎల్లప్పుడూ దళిత , గిరిజనులకు, పేద వర్గాలకు తోడుండే పార్టీ కాంగ్రెస్ పార్టీ, కావున ప్రజలందరూ రావిర్యాల సభకు తరలి రావాలని అన్నారు.

# మోసం చేయడమే సీఎం కేసీఆర్ నైజం.?

టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎండి రహీం



**సుబేదారి( వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** అబద్ధాలతో తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ నైజం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎండి రహీం విమర్శించారు .మంగళవారం హనుమకొండ గోకుల్ నగర్ రోడ్ లోని టిడిపి ఉప కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దళిత బంధు పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా హుజరాబాద్ నియోజకవర్గం లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఒక లక్ష 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ఆదివాసీ గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి ని వెంటనే అమలు చేయాలని అన్నారు. టిడిపి రాష్ట్ర జిల్లా నాయకులు చిలువేరు మహేష్, వెలిగండ్ల రవీందర్, కటకం కుమారస్వామి, పిట్టల శ్రీనివాస్, మారగాని మనోహర్, తోట రమేష్ ,సతీష్ ,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేసేంత వరకు ఆందోళనను కొనసాగిస్తాం



**కరీంనగర్ జిల్లా,జమ్మికుంట,నేటిధాత్రి:** ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గారంపల్లి సాంబశివరావు (61) మూడు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా.. మృతికి కారణం అతని తమ్ముడు శ్రీకాంతేనని మృతుని కుటుంబ సభ్యులు 3 రోజులుగా శవంతో శ్రీకాంత్ ఇంటి ముందు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామస్తులు మూకుమ్మడిగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఆందోళనను విరమింప చేసి సమస్యను సామరస్య పూరితంగా పరిష్కరించుకోవాలని నచ్చజెప్పి తాసిల్దార్ తో మాట్లాడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గారంపల్లి సాంబశివరావు తమ్ముడు



శ్రీకాంత్ లకు మధ్య వాళ్ల తండ్రి ఆస్తి 12 ఎకరాలు ఉండగా... శ్రీకాంత్.. సాంబశివరావుకు తెలియకుండానే సదరు భూమిని శ్రీకాంత్ ఒక్కడే తన పేరు మీద చేయించుకున్నట్లు చెప్పారు. ఎవరి వాటా వాళ్లకు వాటా ప్రకారం పట్టా చేసుకోవాలని పలుమార్లు పంచాయితీ నిర్వహించినప్పటికీ.. శ్రీకాంత్ వినకుండా మొండిగా వ్యవహరించేవాడని గ్రామస్తులు తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల శ్రీకాంత్ కోర్టు నుండి సదరు భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ తీసుకచ్చినట్లు చెప్పారు. ఆదివారం రోజు ఉదయం సాంబశివరావు వ్యవసాయ భూమి వద్ద మృతి చెంది కనిపించడంతో... గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తను చనిపోవడానికి కారణం శ్రీకాంతేనని శ్రీకాంత్ వల్లనే అతడు మృతి చెందాడని భావించిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గత మూడు రోజులుగా శ్రీకాంత్ ఇంటివద్దనే ఉంచి ఆందోళన చేపట్టినప్పటికీ... ఫలితం లేకపోవడంతో.. మంగళవారం ఇల్లందకుంట తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా... రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా శ్రీకాంత్.. సాంబశివరావుకు చెందిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న దానిని రద్దు చేస్తూ తిరిగి సాంబశివరావు కుటుంబ సభ్యులకు సదరు భూమిని పట్టా చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమం విరమించే ప్రసక్తే లేదని భీష్మించుకు కూర్చున్నారు. పోలీసులు ఎంత నచ్చజెప్పినప్పటికీ వినకపోవడంతో... ఆందోళన కొనసాగుతుందని, బాధిత కుటుంబానికి న్యాయం చేసినప్పుడు మాత్రమే తమ ఆందోళన విరమింపజేస్తామని గ్రామస్తులు ముక్తకంఠంతో చెప్తున్నారు.

# నిరుద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

వైఎస్ షెర్మిళను కలిసిన మారేపల్లి సుధాకర్



**శాయంపేట,నేటిధాత్రి:** నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రతి మంగళవారం వైయస్ షర్మిల తలపెట్టిన దీక్షకు మద్దతు తెలుపుతూ వైఎస్ షర్మిలను కలిసిన వైయస్సార్ టిపి నాయకులు మారేపల్లి సుధాకర్. మంగళవారం వైయస్ షర్మిల గూడూరు మండలంలో గుడెప్పి గ్రామంలోని నిరుద్యోగులను పరామర్శించి, నిరుద్యోగుల తరుపున నిలబడి వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేస్తూ, నిరుద్యోగుల తరుపున దీక్ష చేస్తున్నా విషయం తెలిసిందే. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులపై కపటప్రేమ చూపుతుందని తెలంగాణా వచ్చి ఏడూ సంవత్సరాలు ఐన నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదు, ఉద్యోగ నోటిఫికేషన్లు రాక నిరుద్యోగ భృతి ఎదురుచూస్తూ ఏజ్ లిమిట్ దాటి నిరాశ నిస్పృహకు మానసిక ఆవేదనకు గురై యువత మరణిస్తున్నారని, టిఆరెస్ ప్రభుత్వానికి ఎలక్షన్లకు వృధా ఖర్చు పెట్టడము మాత్రమే తెలుసు విద్యార్థులను నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షెర్మిల తీవ్రంగా ఖండించినట్లు తెలిపారు. గూడూరు మండలానికి వచ్చిన వైయస్ షర్మిలను మర్యాద పూర్వకంగా కలిసి దీక్ష లో పాల్గొన్నట్లు మారాపెల్లి సుధాకర్ తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాలకొండయ్య



**రాజోలి,నేటిధాత్రి:** ప్రస్తుతం వానలు కురుస్తున్న కారణాన దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, డెంగీ, తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందువలన మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జోగులాంబ గద్వాల జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాలకొండయ్య అన్నారు. ఇంటిలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఆయన అన్నారు. ఇళ్లలో గానీ ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, టీ కప్పులు తదితర నీరు నిల్వ ఉన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించా లని ఆయన అన్నారు. వారం లో ఒక రోజు నీటి కుళాయి లను శుభ్రపరచి నీటిని వాడుకోవాలని చెప్పారు. ఇళ్ళ లో ఉన్న కూలర్ లను, ఫ్రిజ్ లు, ఏ సి లలో నీరు లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు. దోమలు రాకుండా ఇంటి కిటికీలకు, తలుపు లకు జాలీ పెట్టుకోవాలని , అని ఆయన అన్నారు. ఇంటి పరిసరాలలో ఉన్న గుంతలను నీరు నిల్వ లేకుండా పూడ్చి వేయాలని తెలిపారు. మండల ప్రజలు తమ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్, హెల్త్ అసిస్టెంట్ చిన్న కృష్ణ, ఏ ఎన్ ఎమ్ లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# గాదరి కిషోర్ దాడులకు ప్రతి దాడులు తప్పవు

బియస్ఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్



**కేయూ క్యాంపస్,నేటిధాత్రి:** ఉస్మానియా విద్యార్థి నేత పాల్వాయి నగేష్ పై తుంగతుర్తి లో దాడిని నిరసిస్తూ బి.యస్.ఫ్ మరియు డి.ఎమ్. ఎస్.ఎ ఆధ్వర్యంలో కె.యూ రెండో ద్వారం వద్ద తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ చిత్ర పటాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బియస్ఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ రాజీనామా చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి నాయకులు పాల్వాయి నగేష్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గం లోని నాగారం మండలం పస్తాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించే సందర్భంగా గాదరి కిషోర్ అనుచరులు టిఆర్ యస్ గుండాలు మూకుమ్మడిగా పాల్వాయి నగేష్ పై మారణాయుధాలతో దాడి చేశారు. ఒక బహుజన బిడ్డ, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతుదారులు పాల్వాయి నగేష్ పై దాడి చేయడం చాలా హేయమైన చర్య అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్ నీ గుండా రాజకీయాల నడువబోవని,నీ అరాచకాలకు ప్రజలు అడ్డుకట్ట వేస్తారని ఈ దాడికి ప్రతిదాడులు చేస్తామని హెచ్చరించారు. వెంటనే పాల్వాయి నగేష్ కు ఎమ్మెల్యే గాదరి కిషోర్ క్షమాపణ చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో డి.యమ్. యస్.ఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొట్ల తేజ, సంఘ సభ్యులు గంట ప్రసాద్, సందీప్, దేవరాజ్, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మద్యం సేవిస్తున్నారు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నేటిధాత్రి:** ఇల్లంతకుంట మండలంకంది కట్కూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో.. గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాలలో మద్యం సేవించడం మద్యం సీసాలు పగలగొట్టడం రాత్రి వేళలో గ్రామానికి చెందిన యువకులు చేస్తున్నారు ఇలా చేయడం చట్టపరమైన నేరం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును ఇట్టి విషయాన్ని గ్రహించి ప్రభుత్వ పాఠశాల ఒక దేవాలయం భావించి అక్కడ ఎలాంటి మద్యం సేవించడం కానీ సీసాలు పగలగొట్టడం కానీ చేయరాదు

# కార్పొరేషన్ బీసి సంఘం అధ్యక్షుడి నియామకం



**డెస్క్,నేటిధాత్రి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతులమీదుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మంతిని రఘు ,జిల్లా యువజన సంఘం నోముల శ్రీధర్, విద్యార్థి విభాగం సంఘం పిట్టల రమేష్,ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులుగా పాలడుగులకనకయ్య,ని నియమించినట్లు ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆఫీసులో నియామక పత్రాన్ని అందజేశారు. రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులుగా బాధ్యతలు ఇచ్చిందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం .రాష్ట్ర సంఘానికి, జిల్లా సంఘాల కు, యువజన సంఘాల కు, విద్యార్థి సంఘాలకు, మరియు బీసీ కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలుపుతూ,మనస్ఫూర్తిగా బీసీలకు న్యాయం జరిగేలాగా పోరాటం చేస్తానని, జాతీయ బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకు తెలియజేయడమైనది. జాతియ బీసీ సంక్షేమ సంఘం కార్పొరేషన్ అధ్యక్షులుగా నియమించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడడం జరిగింది.

నేటిధాత్రి

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

18-08-2021 బుధవారం



# జాతీయ యువజన అవార్డ్ గ్రహీతను అభినందించిన కేయూ విసి



**కేయూ క్యాంపస్, నేటిధాత్రి:** ఇటీవల కేంద్ర క్రీడల యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సామాజిక సేవలో విశిష్ట సేవలందించిన వారికి జాతీయ యువజన అవార్డులను ఆగస్ట్ 12 న ఢిల్లీలో ప్రధానం చేయగా కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్లవిభాగ పరిశోధన విద్యార్థి మహ్మద్ ఆజమ్ ఎంపికై, అవార్డును అందుకోవడం జరిగింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు అందుకున్న మహ్మద్ ఆజమ్ ను కాకతీయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య రమేష్ ఆజమ్ ను అభినందిస్తూ యువత దేశభక్తి, క్రమశిక్షణ,సామాజిక స్పృహ అలవర్చుకొని, సమాజంలో సామాజిక సమస్యలను అధ్యయనం చేస్తు, అవగతం చేసుకోని,వ్యక్తిత్వాన్ని పెంపోందించుకోని దేశ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డుకు ఎంపికై కాకతీయ విశ్వవిద్యాలయ ఖ్యాతిని ఇనుమడింపజేసిన ఆజమ్ ను అభినందిస్తూ యువత దేశాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఆజమ్ ఆంగ్లవిభాగ విభాగంలో డాక్టర్ ఆర్. మేఘన రావ్ పర్యవేక్షణలో పరిశోధన చేస్తున్నారు. ఈ అభినందన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ రిజిష్టార్ బి.వెంకట రాంరెడ్డి, డాక్టర్ ఆర్ మేఘన రావ్ పాల్గొని అభినందనలు తెలిపారు.

# డబ్బులడిగితే అనుమానించాల్సిందే.!

- ఆగని నకిలీ రిక్వెస్ట్‌లు!
- ఫేస్ బుక్ కేంద్రంగా ఇతరుల పేరుతో ప్రొఫైల్
- ఫ్రెండ్‌రిక్వెస్ట్‌లు పంపుతూ... ఆ తర్వాతడబ్బుల డిమాండ్
- నిజమేనని నమ్మి మోసపోతున్న పలువురు
- నియంత్రణ లేకపోవడంతో అసలు ప్రొఫైల్ దారుల ఇబ్బందులు
- ప్రముఖుల ప్రొఫైల్సే సైబర్ నేరగాళ్ల టార్గెట్

**కాజీపేట, నేటిధాత్రి:** ప్రొఫైల్ సృష్టిస్తారు.. ఫ్రెండ్ రిక్వెస్ట్ లు పంపుతారు... కష్టాల్లో ఉన్నాం కొంత సొమ్మును అకౌంట్‌కు పంపించమని కోరుతారు. ఇలా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలు ఆగడం లేదు. పొరపాటున డబ్బులు పంపితే మోసపోయినట్లే.. నకిలీ ప్రొఫైల్‌తో ఫేస్‌బుక్ ఖాతాను తెరుస్తూ... డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యవహారంపై సైబ ర్ క్రైం పోలీసులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నా... సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతూనే ఉంది.. అచ్చంగా ఒరిజనల్ ఖాతా పేరుతో ఉండేలా ఉండటంతో కొందరు మన వాడికి నిజంగానే ఏదో ఇబ్బంది ఉందని భావించి




సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాల్లో డబ్బులు డిపాజిట్ చేస్తున్నారు. ఈ వ్యవహారం అనేక మందిని ఇబ్బందులకు గురిచేస్తోంది. అయితే ఫ్రెండ్ రిక్వెస్ట్ లు వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని పోలీసులు సూచిస్తున్నారు. పెరుగుతున్న సోషల్ మీడియా వినియోగంతో ఏదీ అసలు, ఏదీ నకీలీయో అనేది తెలుసుకోవడం కష్టంగా మారింది. దీంతో సైబర్ నేరగాళ్లు సైతం అందివచ్చిన ఏ అవకాశానైన సరే వదిలిపెట్టడం లేదు. అతి తక్కువ కాలంలోనే దోపిడి చేసేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే నకిలీ ప్రొఫైల్‌తో ఫేస్‌బుక్‌లో ఖాతాలు సృష్టిస్తూ మోసాలు చేస్తున్నారు. వీరి చేతిలో మోసపోతున్న వారంతా రోజరోజుకు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తుంది. అయితే అంత సులభంగా ఫేస్‌బుక్‌లో వచ్చే రిక్వెస్ట్ లను నమ్మవద్దని, ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలని పోలీసులు కోరుతున్నారు.




## రిక్వెస్ట్ పంపి... ఆతర్వాత డిమాండ్

సామాన్యులకు సైతం ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత రోజుల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరిగింది. దీంతో వాట్సప్, ఫేస్‌బుక్ ఫీచర్లు ప్రతి ఒక్కరికి సులువుగా మారాయి. దేశం నలుమూలల్లో ఎక్కడి నుంచైనా సరే.. సైబర్ నేరగాళ్లు పుట్టుకొస్తున్నారు. ఫేస్‌బుక్‌లో అనేక మంది ప్రొఫైల్స్ ను సెర్చ్ చేస్తున్నారు. ఎవరికి ఎక్కువ ఫాలోయింగ్ ఉంది, ఎవరిపేరుతో ఫేస్ బుక్ క్రియేట్ చేస్తే డబ్బులు వస్తాయో తెలుసుకుంటున్నారు. ఆ తర్వాత వారి ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లో నుంచి, ఫోటోలు డౌన్‌లోడ్ చేస్తూ, అకౌంట్ క్రియేట్ చేస్తున్నారు. అచ్చం నిజమైన వ్యక్తే అనేట్టుగా అకౌంట్ క్రియోట్ చేయడంతో అనుమానం రాకపోవడంతో ఇతరులు కూడా నమ్మి, వారు పంపిన రిక్వెస్ట్‌ను ఒకే చేస్తున్నారు. ఆ తర్వాత ఫేస్ బుక్ మెసెంజర్ ద్వారా చాటింగ్ చేస్తూ డబ్బులు కావాలంటూ చాటింగ్ చేయడంతో నిజమేనని నమ్మి, వారు సూచించిన ఫోన్ నెంబర్లతో పాటు, అకౌంట్ నెంబర్లలో డబ్బులు వేస్తున్నారు. ఆ తర్వాత మోసపోయామని తెలుసుకుని, అసలు ఫేస్ బుక్ ఖతాదారుడికి చెప్తున్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న వాటిలో ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో నిర్ధారించుకోలేని గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి ఫలితంగా అనేకమంది బాధితులుగా మిగిలిపోతున్నారు. ఇటీవల కాజీపేట మండల పరిధిలోని ఓ ప్రజా ప్రతినిధి కుమారుడి పేరు మీద నకిలీ అకౌంట్ ను క్రియేట్ చేసి డబ్బులను డిమాండ్ చేశారు. అనుమానం రావడంతో అతను అసలు అకౌంట్ దారుడికి సమాచారాన్ని అందించాడు. అతను వెంటనే ఫేస్ బుక్, వాట్సాప్ లలో అకౌంట్ హ్యాక్ అయిందని డబ్బులు ఎవరు పంపవద్దని సమాచారాన్ని పోస్ట్ చేశాడు.

## ఫేస్‌బుక్ ప్రొఫైల్‌ను లాక్ చేసుకోవాలి

ఇతరుల పేరుతో నకిలీ ఫేస్ బుక్ క్రియోట్ చేయకుండా ఉండాలంటే పలు సూచనలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్ వినియోగదారులు తమ ఖాతాను ప్రైవసీ సెట్టింగ్స్‌లో ఉన్న అప్షన్ల ద్వారా ప్రొఫైల్‌ను లాక్ చేయాలని, దీని ద్వారా తమ ఖాతాలో ఉన్న వ్యక్తులు తప్ప ఇతరులు వాటిని చూసే అవకాశం ఉండదని పోలీసులు సూచిస్తున్నారు. అంతేకాదు ప్రొఫైల్ పేరుతో నకిలీ ఖాతా సృష్టించినట్లు తెలిస్తే వెంటనే, ఫేస్‌బుక్ నకిలీ ఖాతా తెరువబడిన వ్యక్తులు తమ ఫోన్‌లోని వాట్సప్ స్టేటస్‌లో.. తన ఖాతా హ్యాక్‌కు గురైందని, ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వొద్దని సూచించేలా పోస్టు చేయాలని కోరుతున్నారు. తెలిసిన వాట్సప్ గ్రూప్‌ల్లోకూడా ఈ విషయాన్ని షేర్ చేయాలని పోలీసులు చెప్తున్నారు. నకిలీ ఖాతా తెరవబడిన అకౌంట్ యొక్క యూఆర్ఎల్ వివరాలతో ఫేస్ బుక్ లోని ఫిర్యాదు సెంటర్ రిపోర్ట్ కు కనీసం ఇరవై మందితో రిక్వెస్ట్ పెట్టిస్తే వెంటనే నకిలీ ఖాతా డిలేట్ అయిపోతుందని చెప్తున్నారు. ఈవిషయాలను తప్పక పాటిస్తే, ఎవరూ కూడా తమ డబ్బులను పోగొట్టుకునే అవకాశం లేదని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, పెద్దగా పరిచయం లేని వాళ్ల నుంచి వచ్చే సందేశాలు అవాస్తవాలని, వాటిని వెంటనే నమ్మి, స్పందిచవద్దని కోరుతున్నారు.

# ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం నిర్మించాలి

ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు



**కేయూ క్యాంపస్,నేటిధాత్రి:** భారత మాత ముద్దుబిడ్డ, తొలి తెలుగు బహుజన విప్లవకారుడు, దళిత - బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నిర్మించి, ఆయన చరిత్రను బావి భారత పౌరులకు తెలియచేయాలని కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ ఫౌండేషన్ కార్యదర్శి అగపాటి రాజ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన పాపన్న గౌడ్ 371 జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యాతిధిగా హాజరై పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి మాట్లాడారు. పాపన్న చరిత్రను మహ్మదీయులు వక్రీకరించారని, ఒక బందిపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని అన్నారు. కానీ తెలంగాణాలో ఎంతో మంది జానపద కళాకారులూ పాటల రూపంలో ఆయన వీరత్వాన్ని ప్రచారం చేసి ఈ సమాజానికి ఆయన చరిత్రని అందించారు. అదే విధంగా మొట్టమొదటగా మల్లంపల్లి సోమశేఖర శర్మ రాసిన వ్యాసం ధ్వారా పాపన్న గొప్ప వీరుడని రాజ్యాలను నిర్మించి రాజుగా పరిపాలించారని తెలిపారు. బనగాన యాదగిరి గౌడ్ మాట్లాడుతూ 21 కోటలు నిర్మించి 30 సంవత్సరాలు పరిపాలించి ఏడున్నర నెలలు గోల్కొండ కోటను పరిపాలించి బహుజన రాజ్యంను స్థాపించిన ప్రపంచంలోనే ఏకైక వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న అని చెప్పారు. తెలంగాణ చరిత్రను పునర్నిర్మాణం చేసుకునే తరుణంలో పాపన్న చరిత్రను సమగ్రంగా పొందుపరచాలని డాక్టర్ చిర్ర రాజు కోరారు. కామ్రేడ్ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతిని ఉద్దేశించి వర్సిటీ చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ సర్వాయి పాపన్న కు సంబంధించిన జీవిత విశేషాలు, అతని సామ్రాజ్యం నిర్మాణం, పరిపాలన విశేషాలు, 24 కోటల గురించి వివరించారు. సర్వాయి పాపన్నను రాన్సం ఆఫ్ రెడ్ చీఫ్ అని పిలిచారు. అతనిని ఒక బందిపోటు దొంగ గా చరిత్రలో వక్రీకరించారనీ, అతడు ప్రజలకు చేసిన సేవ గురించి కానీ అతను ఒక గొప్ప సామాజిక వాది అని గానీ చరిత్రలో రాయలేదు, అతనికి చరిత్రలో సముచిత స్థానం కల్పించలేదని, అతనిపై పూర్తి స్థాయిలో పరిశోధన జరిపి భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమములో కూడా డైరెక్టర్ డా. చిర్ర రాజు గౌడ్ గారు, తెలంగాణా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనాగాని యాదగిరి గౌడ, యూనివర్సిటీ ఉద్యోగ సంఘ నాయకులు పంజాల శ్రీధర్ గౌడ్, వళ్ళలా తిరుపతి గౌడ్, డా. బుర్రి ఉమా శంకర్, డా. వంగల సుధాకర్, డా. తండు నాగయ్య గౌడ్, డా. చీకటి శ్రీనివాస్, డా. గోపినాథ్, డా. బుర్ర శ్రీధర్, డా. గంధసిరి రవీందర్ గౌడ్, తాళ్లపల్లి నరేష్ గౌడ్, మార్క కిరణ్ గౌడ్, డా. మల్లేష్ గౌడ్, డా. నారగోని శ్రీనివాస్ గౌడ్, డా. సర్ధార్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**కాజీపేట,నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండ పోచమ్మ దేవాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ మునీగాల సరోజన కొబ్బరికాయను కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు డివిజన్ లో పేరుకుపోయిన సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని అన్నారు. సరైన డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేని కాలనీలల్లో వాటి నిర్మాణానికి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కార్పొరేటర్ కు ధన్యవాదాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ దేవాలయం అధ్యక్షులు బుర్ర రాజేందర్ గౌడ్, నర్మెట బిక్షపతి గాండ్ల, బొల్లికొండ వినోద్ కుమార్, ఈదురు అనిల్ కుమార్, కొలిపాక వెంకటస్వామి, దొంతుల సత్యం, చందా రాజు సునీల్, బండ విజయ్ కుమార్, వసుకుల దేవేందర్, వసుకుల వెంకటస్వామి, ఆరూరి తిరుపతి, రాసమల్ల వెంకటస్వామి, మోడెమ్ రాజేందర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును బర్తరఫ్ చేయాలి



**వరంగల్ నేటిధాత్రి:** మైనంపల్లి హనుమంతరావు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి పవన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మైనంపల్లి దిష్టి బొమ్మ దగ్ధం. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు పవన్,నాగవెల్లి సునీల్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని మల్కాజిగిరి ప్రాంతంలో 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిజెపి కార్పొరేటర్ పై టిఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అతని అనుచరులు దాడి చేయడం జరిగింది. అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై అసభ్య పదజాలం తో మాట్లాడిన హనుమంత రావు ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలి. నిరంతరం ప్రజల కోసం పోరాడే వ్యక్తి బండి సంజయ్ అలాంటి వ్యక్తి పై అసభ్య పదజాలంతో మాట్లాడని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజల చేతిలో ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ఒక పార్లమెంట్ సభ్యులు పై ఇలాంటి మాటలు మాట్లాడడం వలన ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేయాలి అలాగే ఎమ్మెల్యే బండి సంజయ్ కు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే హనుమంత రావు ను భర్తరఫ్ చేసేంతవరకు బీజేవైఎం తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం ఐటీ వింగ్ సెల్ కో కన్వీనర్ అపురూప సాయి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గందెసరి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులు వలస రిషి వర్ధన్, కొల్లూరి కళ్యాణ్, అధికార ప్రతినిధి కందుకూరి సాయి,7డివిజన్ అధ్యక్షులు చిలుక మహేష్,బీజేవైఎం నాయకులు మాట్లా వంశీ, ఎర్ర మేఘనత్, సాయి దీరజ్, మహేందర్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు

# మహిళా సమగ్ర అభివృద్ధికి కృషి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



**హసన్ పర్తి,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలోని కెఎల్లెన్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన హసన్ పర్తి మండల స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాసన్ పర్తి మండలానికి చెందిన 581 సంఘాలకు వడ్డీ లేని రుణాలు 3.44కోట్లు, 81సంఘాలకు స్వశక్తి పథకం ద్వారా 4.88కోట్లు మొత్తం 662 స్వయం సహాయక సంఘాలకు 8.32కోట్ల పైచిలుకు రుణాలను ఎమ్మెల్యే అరూరి రమేష్ డ్వాక్రా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతపాక సునీత, జడ్పిటీసీ రేణుకుట్ల సునీత, డీఆర్ డీఏ పీడీ శ్రీనివాస్,యంపిడిఓ రామక్రిష్ణ, ఎస్సి ఆర్పీ రవీందర్ రావు,వైస్ యంపిపి బండా రత్నాకర్ రెడ్డి,మండల అధ్యక్షుడు బండి రజిని కుమార్,అంచూరి విజయ్ కుమార్,పిఎసియస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్,వివిద గ్రామాల సర్పంచులు,యంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బందు విజయవంతం



**వరంగల్,నేటిధాత్రి:** 1 వ డివిజన్ ఎర్రగట్టు గుట్ట జంక్షన్ వద్ద సమావేశంలో డివిజన్ టీఆర్ ఎస్ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళిత బందు పథకానికి మద్దతుగా నేడు హుజురాబాద్ లో నిర్వహించిన దళిత బందు ప్రారంభోత్సవ సభకు వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన 1వ డివిజన్ టీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, నంది శ్రీనివాస్, తోట నాగరాజు, కత్తెర శాల ప్రశాంత్, గొల్ల పల్లి శ్రీకాంత్, కోడెల ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ సాధించిన సోమయ్య



**హన్మకొండ, నేటిధాత్రి:** మహారాష్ట్ర నాందేడ్ లోని స్వామి రామానందా తీర్థ మారత్వాడ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు, వాణిజ్య శాస్త్ర పరిశోధకుడు మట్టపెల్లి సోమయ్య కు డాక్టర్ ప్రకటించారు. ఏ ఫైనాన్షియల్ పర్ఫార్మెన్స్ ఆఫ్ డిస్ట్రిక్ సెంట్రల్ కోపరేటివ్ బ్యాంక్ వరంగల్ మరియు కరీంనగర్ అనే అంశంపై ఆచార్య సికె హర్మ్ వెల్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారని సోమయ్య తెలిపారు. మహబూబాబాద్ జిల్లా బొద్దుగొండ గ్రామానికి చెందిన వీరు మొదట 2001లో జూనియర్ కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడిగా చేరి 2010లో డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా ప్రమోషన్ పొంది ప్రస్తుతం వరంగల్ లోని రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ సాధించిన వీరిని కాకతీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ జనార్దన్ రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ సంజీవయ్య డాక్టర్ సురేందర్ రెడ్డి, డాక్టర్ మల్లేశం డాక్టర్ చిన్న, లింగారెడ్డి మురళీధర్, మధు, రామకృష్ణారెడ్డి మరియు రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు అభినందించారు.

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**హసన్ పర్తి నేటిధాత్రి:** సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సబ్బండవర్గాలకు పండుగ రోజని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 371వ జయంతి ఉత్సవాల సందర్భంగా గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ ముచర్లలో గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ,మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటరశ్వర్లు, డివిజన్ ప్రెసిడెంట్ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, బండి రజిని కుమార్, గౌడ సంఘం నాయకులు చిర్ర రాజు, చిర్ర సుమన్, వడ్ల కొండ వేణుగోపాల్, చిర్ర వీర్ స్వామి, చిర్ర సోమయ్య, వడ్ల కొండ రమేష్ , చిర్ర రాజేష్, చిర్ర రాజేందర్ మెరుగు రాజేష్, వెంకటేష్, , టీఆరెఎస్ నాయకులు సూర ప్రతాప్ మట్టెడ పౌల్, సాయి రెడ్డి, శ్యామ్, సూర ప్రమోద్, సూర సతీశ్, మట్టెడ అనిల్, శ్రీనివాస్, రమేష్, సతీశ్,శ్రీరామ్,కరుణాకర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నేటిధాత్రి
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
నేటిధాత్రి
నేటిధాత్రి
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

